క్లుప్తంగా

నేడు 'చలో ఇందిరా పార్కు'

కాంగ్రెస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేవ భాస్కర్‌రెడ్డి



మహేశ్వరం: సర్పంచ్‌ల నిధులు–విధులు, సర్పంచ్‌లకు పూర్తిస్థాయి అధికారాలు కల్పించాలని.. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ.. సర్పంచ్‌ల హక్కుల కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపట్టనున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవ భాస్కర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు చేపట్టే ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా సోమవారం 11కేవీ పసుమాముల ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కె.రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పసుమాముల, గౌరెల్లి, కళానగర్ పరిసర ప్రాంతాలలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆయన చెప్పారు.

ఘనంగా శతచండీ హోమం



హోమం నిర్వహిస్తున్న గురూజీ

కందుకూరు: పులిమామిడి పరిధిలోని శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో గురూజీ బ్రహ్మశ్రీ అనిల్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో ఆదివారం శతచండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు వేద బ్రాహ్మణులతో శతచండీ పారాయణం చేసిన అనంతరం శతచండీ హోమాన్ని నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండి నూతన సంవత్సరమంతా ఆరోగ్యంగా, ఐశ్వర్యంగా వర్ధిల్లాలనే సంకల్పంతో హోమం నిర్వహించామన్నారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు వితరణ, అన్నదానం చేశారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రబృందం

కందుకూరు: తమతో చదువుకున్న స్నేహితుడు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటాన్ని గుర్తించిన అతని మిత్రులు ఇంటి నిర్మాణానికి ఆర్థికంగా చేయూతనందించారు. మండల పరిధిలోని ఆకులమైలారంలో 1989–90 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడు కటికె దర్శన్‌కు ఇంటి నిర్మాణానికి రూ.84,300 జమచేసి అందజేశారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

హస్తినాపురం: ఇసుకలారీల యజమానులపై గుండాలతో దాడికి పాల్పడిన అయితగోని లక్ష్మయ్యగౌడ్ పైకఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నందారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనస్థలిపురం సీఐ సత్యనారాయణకు అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. వనస్థలిపురంలోని ఆటోనగర్ బాల్‌రెడ్డి ఇసుకలారీల అడ్డాదగ్గర లారీ అసోసియేషన్ నాయకులందరూ డిసెంబర్15 న ఓవర్‌లోడ్‌లు వద్దని కేవలం పాసింగ్ లోడులు మాత్రమే తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నామని దీనిని అతిక్రమించిన అయితగోని లక్ష్మయ్యగౌడ్ అసోసియేషన్ నిర్ణయాలను అతిక్రమించినందుకు అసోసియేషన్ ప్రతినిధులు మందలించడంతో గుండాలతో దాడిచేయించారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సలావుద్దీన్, సుర్వీరాజుగౌడ్, మాధవ రెడ్డి పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

ఆమనగల్లు: మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్, ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మణ్, సాయిరాం, గౌరవాధ్యక్షులుగా రఘురాములు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఆనంద్‌కుమార్, తిరుపతయ్య, కోశాధికారిగా గిరి, ప్రచార కార్యదర్శులుగా మహేశ్, సాయికిరణ్, కార్యదర్శులుగా అశోక్, నవీన్, కరుణాసాగర్, వినోద్, సురేశ్, కిరణ్, సహాయ కార్యదర్శులుగా నర్సింహ, సతీష్‌కుమార్, నర్సింహ, మల్లేశ్, గౌరవ సలహాదారులుగా జంగయ్య, రఘునందన్, మదన్‌గోపాల్, వెంకటేశ్, పెంటయ్యను ఎన్నుకున్నారు. మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడిగా ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సాయి, రాఘవేందర్, సాయిరాంను ఎన్నుకున్నారు.

వైకుంఠ ఏకాదశికి ఆలయాలు ముస్తాబు

పహాడీషరీఫ్: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మామిడిపల్లిలోని ప్రాచీనమైన బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. దాతల సహకారంతో ఈ సారి కొంగొత్త రంగులతో అదనపు ఆకర్షణ సంతరించుకుంది. ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, దాతల పర్యవేక్షణలో సోమవారం వైకుంఠ ఏకాదశికి సంబంధించి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున ఉత్తర ద్వారా ప్రవేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఉదయం 4.30గంటలకు స్వామి వారికి అభిషేకం, అర్చనలు కొనసాగనున్నాయన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం 6గంటలకు స్వామి వారి గరుడ వాహన సేవ ఊరేగింపు నిర్వహించనున్నారు.

నాటి శిల్పకళా వైభవానికి నిదర్శనం

చుట్టూ పంట పొలాలు.. కొండలు.. గుట్టలు.. కోనేరుల నడుమ ప్రశాంత వాతావరణంలో మామిడిపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి వారు కొలువుదీరారు. దాదాపు ఐదారు వందల ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయం నాటి శిల్ప కళా వైభవానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. స్వామి వారి ఆలయ మండపాన్ని 30రాతి స్తంభాలతో నిర్మించారు. ఈ స్తంభాలు పద్మములచే లిఖించబడి ఉన్నాయి. ఆలయ మండపం ఎదుట రాతితో శ్రీకుర్మం (తాబేలు) ముద్రించారు. శ్రీకర్మం ప్రాచీనమైన ఆలయాలకే ప్రత్యేకంగా ఉంటుంది. ఆలయం బయట ఉన్న కోనేరు ప్రాచీన రాతి కట్టడం. అన్ని కాలాల్లో నీరు సమృద్ధిగా ఉండడం ఈ కోనేరు ప్రత్యేకత.

పెరిగిన భక్తుల తాకిడి

2020 లాక్‌డౌన్ నుంచి దాతలు దామోదర్ సచిన్ సోని, కృష్ణారెడ్డి, నరేందర్‌గౌడ్, రవిప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, కార్పొరేటర్లు శివకుమార్, పవన్‌కుమార్ యాదవ్, ఆలయ మాజీ చైర్మన్ గోపాల్‌యాదవ్ సహకారంతో ఆలయ ప్రాంగణంలో పార్కు, స్వాగత కమాన్, కోనేరుపై కాళేయ మర్దిని విగ్రహం, గోశాలలో శ్రీకృష్ణుడి విగ్రహం, ఆలయ ప్రాకారంపై దశావతరాల నిర్మాణం, గర్భగుడిపై ప్రాకారం నిర్మించి ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగి దేవాదాయ శాఖకు ఆదాయం భారీగా సమకూరుతోంది. ఇక్కడ సీరియల్ షూటింగ్‌లు, స్పెషల్ సాంగ్స్ షూట్‌లు నిత్యం జరుగుతున్నాయి.



పహాడీషరీఫ్: బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం

ఉత్తర ముఖంగా దర్శనమిచ్చే ఏకైక ఆలయం

మీర్‌పేట: దేశంలోనే ఉత్తర ముఖంగా భక్తులకు దర్శనమిచ్చే ఏకైక దేవాలయంగా కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడలోని మత్స్యావతార వేంకటేశ్వర స్వామి ఆయలం ప్రసిద్ధి చెందింది. 500సంవత్సరాల చరిత్ర కలిగి భారతీయ సంస్కృతి, సనాతన ధర్మాచారాలకు ఆలవాలంగా ఉన్న ఆలయమిది. వైకుంఠ ఏకాదశి రోజు మాత్రమే ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటాం, కానీ ఇక్కడ నిత్యం ఉత్తర ద్వారం నుంచే స్వామివారిని దర్శించుకోవడం ఆలయ ప్రత్యేకత.

ఏర్పాట్లు పూర్తి

తుక్కుగూడ: ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలకు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ (ఫ్యాబ్‌సిటీ) ఆది లక్ష్మి అలివేలు మంగ సమేత బాలజీ వేంకటేశ్వర స్వామి ఆలయం, జిన్నాయిగూడ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాలు సిద్ధమయ్యాయి. ఈ ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



మీర్‌పేట: మత్స్యావతార వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు



తుక్కుగూడ: వేడుకలకు ముస్తాబైన జిన్నాయి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం

బీజేపీ నాయకులవి అసత్యప్రచారాలు

కార్పొరేటర్ మమతారెడ్డి



బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్‌లోని శివనారాయణపురం కాలనీ నుంచి బీజేపీలో ఎవరూ చేరలేదని.. కాలనీకి చెందిన మహిళలు టీఆర్ఎస్‌ను వీడలేదని కార్పొరేటర్ లిక్కి మమతారెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కా ర్పొరేటర్ మాట్లాడుతూ.. అసత్య ప్రచారాలు చేసు కుంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఇరుకున పెట్టేందుకు బీజేపీ నాయకులు చేసిన యత్నాలు బెడిసికొ ట్టాయన్నారు. మాయమాటలు చెబుతూ ప్రజలకు కా షాయ కండువాలు కప్ప డం బీజేపీ నాయకులకు పరిపాటిగా మారిందని విమర్శించా రు. విద్యాశా ఖమంత్రి సబితారెడ్డి సహకారంతో బడంగ్‌పేట కా ర్పొరేషన్‌లోని 22వ డివిజన్‌లో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే కొందరు బీజేపీ నాయకులకు మింగుడు పడక ఇలాంటి కుయుక్తు లు పన్నుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వనస్థలిపురం: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని భూలక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసులు ఐకమత్యంగా ఉంటూ ప్రతీ ఏడాది క్యాలెండర్‌ను రూపొందించుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కాశీపతి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు, మాధవరెడ్డి, దేవేంద్ర, నాగేశ్వర్‌రావు, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

కార్పొరేటర్ శివపార్వతి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్

మీర్‌పేట: ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మీర్‌పేట కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి సూచించారు. ఆదివారం నందిహిల్స్ ఫేజ్–1లోని వినాయక మండపంలో కాలనీ అధ్యక్షుడు కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శివపార్వతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ, కాలనీవాసులు నగేశ్‌యాదవ్, ఎం.దుర్గయ్య, కె.జగన్మోహన్‌రావు, సీహెచ్.రఘునాథ్‌రెడ్డి, బి.శంకర్, జి.లక్ష్మణ్, వి.శ్రీనివాస్ కాలనీవాసులు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛాలకు బదులుగా పుస్తకాలు



మహేశ్వరం: సబితారెడ్డికి నోట్ బుక్స్ అందజేస్తున్న నాయకులు



తుక్కుగూడ: మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంత్రి సబితారెడ్డి పిలుపునకు విశేష స్పందన

మహేశ్వరం: నూతన సంవత్సరంలో ఒక నూతన విధానానికి శ్రీకారం చుట్టాలనే విద్యాశాఖ మంత్రి పిలుపునకు నాయకులు, అధికారుల నుంచి విశేష స్పందన లభించింది. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని కలిసేందుకు వచ్చేవారు పుష్పగుచ్చాలు, శాలువాలు, పూలమాలలకు బదులుగా నోట్ పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ నేతలతో పాటు జిల్లాల నుంచి వచ్చిన నాయకులు, అధికారులు మంత్రికి బ్యాగులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి నోట్ బుక్స్, బ్యాగులు, పెన్నులు ఇచ్చిన వారిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు ఇవి ఉపయోగపడుతాయన్నారు. తనతో పాటుగా ఎవరినీ కలిసిన ఇదే విధంగా ముందుకు వెళ్లాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలన్నారు.

ఇరుముడి పూజకు ఆహ్వానం

మండల కేంద్రంలో శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో బీఆర్ఎస్ యువ నాయకుడు కర్రోళ్ల చందు ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మహాపడి, ఇరుముడి పూజకు హాజరుకావాలని విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డిని కలిసి అయ్యప్ప మాలధారణ స్వాములు, నిర్వాహకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, అయ్యప్ప మహా, ఇరుముడి పూజ నిర్వహకులు, బీఆర్ఎస్ నాయకులు చందు ముదిరాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, కేసీ తండా సర్పంచ్ మోతీలాల్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ డైరెక్టర్ కర్రోళ్ల చంద్రయ్య, అయ్యప్ప భక్తులు శ్రీశైలంపలువురు పాల్గొన్నారు

మంత్రికి శుభాకాంక్షల వెల్లువ

తుక్కుగూడ: నూతన సంవత్సరం సందర్భంగా పలువురు నాయకులు ఆదివారం మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ బాదావత్ రవినాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ యువజన విభాగం అధ్యక్షుడు శ్యామేల్ రాజు నగరంలోని ఆమె నివాసంలో కలిసి మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల అందజేత

కందుకూరు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని బాచుపల్లికి చెందిన టీఆర్ఎస్ నాయకులు ఆదివారం విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని కలిసి నోట్ పుస్తకాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గుండాల సురేశ్, నాయకులు నరసింహ, రాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

జంగయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్

మీర్‌పేట: మృతి చెందిన కార్మికుడు జంగయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న బొమ్మని జంగయ్య శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కిషన్ ఆదివారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.చంద్రమోహన్, డి.జగదీష్‌లతో జంగయ్య భౌతిక కాయానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25ఏళ్లుగా మీర్‌పేట ప్రాంతంలో ప్రజలకు సేవలందించిన జంగయ్య మృతి కుటుంబానికి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌కు తీరని లోటన్నారు. జంగయ్య మృతితో కుటుంబం రోడ్డున పడిందని, కార్పొరేషన్ అధికారులు జంగయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దాసరి బాబు, యాదగిరి, కార్మికులు పాల్గొన్నారు.



జంగయ్య భౌతిక కాయానికి నివాళి అర్పిస్తున్న కిషన్, సీఐటీయూ నాయకులు

ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయండి

మంత్రి సబితారెడ్డికి పత్యానాయక్ వినతి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి సబితారెడ్డిని.. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్ కోరారు. హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆదివారం మంత్రి సబితారెడ్డిని టీఆర్ఎస్ నాయకులతో కలిసి పత్యానాయక్ ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. జిల్లాల పునర్విభజన అనంతరం ఆమనగల్లు మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశారని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలో ఆర్టీఓ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం, పోలీసు ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మండలంలో బీటీరోడ్లకు నిధులు మంజూరు చేయాలని పత్యానాయక్ వినతిపత్రంలో కోరారు.

సేవ చేసేందుకే ఫౌండేషన్ స్థాపన



అమ్మ ఫౌండేషన్ ప్రారంభోత్సవంలో చైర్మన్ వై.శ్రీనివాస్, కార్పొరేటర్ గౌరీశంకర్

మీర్‌పేట: సేవ చేయాలనే లక్ష్యంతోనే అమ్మ ఫౌండేషన్‌ను స్థాపించినట్లు చైర్మన్ వై.శ్రీనివాస్ తెలిపారు. కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడలోని వీ.ఆర్. గ్రాండ్‌లో ఆదివారం అమ్మ ఫౌండేషన్ ఆర్గనైజేషన్‌ను కార్పొరేటర్ కొండ్ర గౌరీశంకర్‌తో కలిసి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతగా అనాథలు, నిరుపేద పిల్లలు, వృద్ధులకు అండగా నిలిచేందుకే ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్‌నగర్ వాసులు జేడీ.మల్లేశ్, దోమలపల్లి కుమార్, కాళ్ల కుమార్, ఎం.భిక్షపతి, కె.ఎల్లయ్య, జేడీ.జంగయ్య, కాశన్న, చిన్నస్వామి, బి.యాదయ్య, సహదేవరాజు, కిషన్, శక్తినగర్, మైత్రిపురం, గాయత్రినగర్ వాసులు పాల్గొన్నారు.

చదువుతో అంతరాలు దూరం

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరాములు యాదవ్



సింధూను సన్మానిస్తున్న శ్రీరాములు యాదవ్, తదితరులు

హుడాకాంప్లెక్స్: చదువుతో పేద, మధ్యతరగతి, కులం, మతం అంతరాలను చెరిపేయవచ్చునని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సరూర్‌నగర్‌కు చెందిన బద్దుల వెంకటేశ్ కుమార్తె సింధూ ఇటీవల ఐఎఫ్ఎస్‌కు ఎంపికైంది. దీంతో ఆదివారం శ్రీరాములు యాదవ్ విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడాకారులతో కార్పొరేటర్ సుజాతనాయక్

హస్తినాపురం: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వంగా విద్యార్థులు ఉంటారని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. సాగర్ రోడ్డులోని కేశవపురి కాలనీ నార్త్ చౌరస్తాలోని శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుజాతనాయక్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోను విద్యార్థులు రాణించాలని సూచించారు. క్రీడల ద్వారా దేహదారుఢ్యంతో పాటు ఏకాగ్రత, పట్టుదల కూడా పెరుగుతాయని అన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, కోఆర్డినేటర్ రఘువంశీ, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కడ్తాల్ పట్టణానికి చెందిన వరికుప్పల జంగమ్మ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వైద్య ఖర్చుల నిమిత్తం సాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.2లక్షలు (ఎల్‌ఓసీ) సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరయ్యింది. ఈ మేరకు ఎల్‌ఓసీ చెక్కును ఆదివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, టీఆర్ఎస్ యువజన నాయకులు రాజేందర్‌యాదవ్ ఉన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో..

ఇబ్రహీంపట్నం: ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.6.08 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్‌ఓసీలను ఆయన ఆదివారం అందజేశారు. అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఎం.వేణుకు, ఎ.మహేందర్‌కు రూ.1.25 లక్షల చొప్పున, ఆగాపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరికి లక్ష రూపాయల ఎల్‌ఓసీలను, ఇబ్రహీంపట్నంకు చెందిన రమేష్‌కు రూ.40 వేలు, పి.శ్రీనివాస్‌కు రూ.56 వేలు, లక్ష్మీకి రూ.60 వేలు, లావణ్యకు రూ.12 వేలు, చైతన్యకు రూ.30 వేలు, దేవేందర్‌కు రూ.60 వేలు విలువచేసే చెక్కులను అందజేశారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హస్తినాపురం: నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1985 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం హస్తినాపురం లోని ఎస్ఆర్ గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. 37 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సహచరులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. రమావత్ శ్రీనివాస్‌నాయక్, రమావత్ పద్మానాయక్, పద్మ, రాధ, విజయమ్మ, నసిరిన్, లక్ష్మీ, వనిత, అంజమ్మ, సునిత, కె.శ్రీనివాస్, కృష్ణ, వసంత్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



మర్రిగూడ జెడ్పీహెచ్చెస్ 1985 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు